ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకుంటే మీ సొంతం

-తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
ప్రభుత్వ స్థలాల్లో జూన్ 2, 2020 నాటికన్న ముందుగా ఎవరైన ఇల్లు నిర్మించికొని ఉన్నట్లయితే వారు జీఓ నెంబర్ 58,59 ప్రకారం వారి స్థలాన్ని రెగ్యులేషన్ చేయడానికి మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ 20,23, 125 గజాల కన్న తక్కువగా ఉన్న ఇంటి నిర్మాణం కోసం జీఓ నెంబర్ 58, 125 గజాల కన్న ఎక్కువ స్థలము ఉంటే జీఓ నెంబర్ 59 ప్రకారం మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ నెల చివరి తేది 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రామంతాపురంలో విద్యుత్ లోవోల్టేజితో ఇబ్బందులు

-పట్టించుకోని విద్యుత్ అధికారులు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రామంతాపురంలో గత రెండు సంవత్సరాలుగా లోవోల్టేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ వార్డు కౌన్సిలర్ చాకలి ఆశోక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... విద్యుత్ సమస్యపై విద్యుత్‌కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసమస్యను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య విద్యుత్ ఏడీకి వివరించమని చెప్పిన ఫలితం లేకుండా పోతున్నదని వాపోయారు. రామంతాపురంలో లో వోల్టేజితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిగా వెళ్లడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు రామంతాపురంలో లోవోల్టేజ్ సమస్యను తీర్చాలన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలి

-ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు
-డబుల్ బెడ్ రూమ్‌ల జాబితాలను అందించాలి
-అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం
-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులతో ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులు,డబుల్ బెడ్ రూమ్,ఇసుక రవాణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఓటరు జాబితాలో చేర్చాలని అన్నారు.ఎన్నికల ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూనే ఉండాలని,ఓటర్ జాబితాలో తొలగించబడిన వాటి వివరాలను పున ః పరిశీలించి సరిచేయాలని సూచించారు.ఏవేని నమోదు, అభ్యంతరాలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే క్షుణ్ణంగా పరిశీలించి సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఒక ఇంటిలో ఆరు మంది కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి తనిఖీ చేసి ఓటర్ జాబితాలో కావాల్సిన మార్పులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.అన్నదమ్ములు విడిపోయినట్లయితే వాస్తవంగా ఉంటే ఇంటికి బై నెంబర్లు ఇచ్చి ఓటర్ జాబితాలో చేర్చాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా తరచుగా రాజకీయ పార్టీల ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరగకూడదని కలెక్టర్ తెలిపారు.ఇసుక అందరికి అందుబాటులో వచ్చే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పనుల అవసరాలకు క్యూబిక్ మీటర్ 600రూపాయలకే ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుకను కచ్చితంగా ట్రాక్టర్ల ద్వారానే తీసుకువెళ్లాలని తెలిపారు.రాత్రి సమయాల్లో,సెలవు దినాల్లో ఇసుకను తరలించకూడదని తహసీల్దార్లకు సూచించారు.నిబంధనలు అధిగమించి ఇసుక రవాణా చేసినట్లయితే వాహనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.తహసీల్దార్‌లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు.ఎలాంటి అక్రమ ఇసుక రవాణా జరిగిన తహసీల్దార్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట నష్టానికి నిధులు మంజూరు కావడం జరిగిందని బాధితులకు గుర్తించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా కూలిపోయిన ఇండ్లకు,చనిపోయిన పశువులకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.డబుల్ బెడ్ రూమ్‌ల ధ్రువీకరణను పూర్తి చేసి జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు అందించే వాటిని నిర్లక్ష్యం చేయకుండా పెండింగ్‌లో లేకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి లబ్ధిదారులకు లాభం చేకూర్చే విధంగా అధికారుల కృషి ఉండాలని ఆయన అన్నారు.డబుల్ బెడ్ రూమ్‌లకు వాస్తవికంగా అర్హులైన అట్టి దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ,డిఆర్ఓ సురేష్ కుమార్,వికారాబాద్ ఆర్డివో విజయ కుమారిలు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలిసిన దళితసేన నాయకులు, ఎంపిపి, పార్టీ అధ్యక్షులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
శామీర్‌పేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు 10లక్షల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ఉత్తర్వు పత్రాలను మండల నాయకులకు అందజేశారు. గురువారం ఉదయం శామీర్‌పేట మండల కేంద్రం నుంచి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, దళితసేన అధ్యక్షులు వి.మురళితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి మల్లారెడ్డి నివాసరంకు తలివెళ్లారు. మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరటంతో వెంటనే మంత్రి మల్లారెడ్డి స్పందించి భవన నిర్మాణం కొరకు ఉత్తర్వులు ప్రొసిడింగ్స్‌ను మండల నాయకులకు మంత్రి అందజేశారు. మండల దళితసేన కమిటీ నూతన అధ్యక్షులు మురళిని మంత్రి మల్లారెడ్డి సత్కరించి అభినందించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి ప్రత్యేకంగ దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ ఉపసర్పంచు ఎన్.రమేశ్‌తో పాటు పలువురు వార్డుసభ్యులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, మండల దళితసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

ధారూర్ ఏప్రిల్27,ప్రభాతవార్త :
ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు గురువారం పట్టుకున్నారు.ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ...ధారూర్ మండలంలోని పలుచోట్ల తనిఖీలు చేస్తుండగా అంపల్లి చౌరస్తా వద్ద ట్రాక్టర్ టిఎస్ 34 ఈటిఆర్ 0472,అలాగే నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మరో ట్రాక్టర్ టిఎస్ 34 ఈ 0701 తనిఖీ చేయగా ఇసుకకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ప్రజాసమస్యలను తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:
గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలో గురువారం కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన హాథ్‌సేహాథ్ జోడో యాత్ర నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ సమన్వయకర్త వజ్రేశ్‌యాదవ్‌తో పాటు నియోజకవర్గంలోని పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర చేశారు. వీధుల్లో డప్పుశబ్దాల మధ్య ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. గ్రామకమిటీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో హాథ్ సేహాథ్ జోడో యాత్ర జరిపారు. ఉదయం వైష్ణవినగర్, బలహీనవర్గాల కాలనీ, చౌదరిగూడలో సాయంత్రం స్వర్ణగిరికాలనీ, ఓయూకాలనీ, వెంకటాద్రిటౌన్‌షిప్, యాదాద్రినగర్, విజయపురికాలనీ తదితర చోట్ల పాదయాత్ర చేశారు. బలహీనవర్గాల కాలనీలో కూర్చొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీ డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, పేదలకు డబుల్‌బెడ్ ఇండ్లు మంజూరు కాలేదని స్థానికులు తెలిపారు. ఈసందర్భంగా పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ పతాకాలను గ్రామకమిటీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఎగురవేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, బోడుప్పల్ కార్పొరేటర్ కొత్త అజయ్‌యాదవ్, పీర్జాదీగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావు గౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, సోసైటీ డైరక్టర్ ఉయిడ్ కుమార్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్, మాజీ సర్పంచ్ బత్తుల రామలింగంగౌడ్, వార్డుసభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ గ్రామ అధ్యక్షులు బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, నాయకులు బిలకంటి దావిద్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఓంప్రకాష్, గంగి శంకర్, శ్రీనివాస్, మహేశ్, క్రాంతి కుమార్, జ్ఞానేశ్వర్, భాస్కర్, స్వామి, యాదగిరి, లక్ష్మయ్య, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

చౌదరిగూడ బలహీనవర్గాలకాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ తదితరులు

-మోసపూరిత వాగ్దానాలతో ప్రజలకు నష్టం -కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు: వజ్రేశ్

ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
పది సంవత్సరాల క్రితం ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు ఆధార్ అప్డేడ్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఆధార్ అప్డేట్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించంఆరు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఆధార్ అప్డేట్ చేసుకోవడం వల్ల తమ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేసుకోవచ్చని అన్నారు.ఆధార్ అప్డేట్ చేసుకున్నవారు రేషన్ కార్డు మీద ఎక్కడి నుంచైన రేషన్ పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా పొందవచ్చని ఆయన అన్నారు.అంతేకాకుండా విద్యను అభ్యసించే విద్యార్థులకు వివిధ స్కాలర్షిప్ పథకాలకు మెరుగైన సౌలభ్యం ఉంటుందని తెలిపారు.తప్పిపోయిన కుటుంబ సభ్యులను ఆధార్ సాయంతో తిరిగి వారి కుటుంబాలకు కలిపే విధంగా ఆధార్ ఉపయోపడుతుందని ఆయన అన్నారు. బ్యాంకు ఖాతాలు తెరవడం మొబైల్ సిమ్ పొందడం సులభతరం అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఆధార్ యుఐడిఏఐ అసిస్టెంట్ మేనేజర్ సత్య కళ,లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు,అడిషనల్ ఎస్పీ మురళీధర్ రావు,డిఎంహెచ్ఓ పాల్వాన్ కుమార్,డీఈఓ రేణుకాదేవి,చీఫ్ పోస్ట్ మాస్టర్ అయూబ్,ఇడిస్ట్రిక్ మేనేజర్ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

మంబాపూర్ పంచాయతీ కార్యదర్శిపై చీటింగ్, పోర్జరీ కేసు నమోదు

-పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై కేసునమోదు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీలో ఇంతకు ముందు పని చేసిన పంచాయతీ కార్యదర్శి కమ్రొద్దిన్ రూ.10 లక్షలు దుర్వినియోగం చేసారు. సర్పంచ్ సంతకాన్ని పోర్జరీ చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిపారు. మంబాపూర్ సర్పంచ్ ఆర్.శ్రావన్ ఇచ్చిన పిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి కమ్రొద్దిన్‌పై చీటింగ్, పోర్జరి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

బొంరాస్‌పేట్,ఏప్రిల్27,ప్రభాతవార్త ః ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని దళిత ప్రజాసంఘాల అధ్వర్యంలో బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీ హక్కులపోరాట సమితి జిల్లా నాయకులు చంద్రయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కోత్తూర్,బురాన్‌పూర్,ఏర్పుమళ్ళ,,మదన్‌పల్లి తదితర గ్రామాల్లో రైతులు ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటూ ఉన్న వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు.అలాంటి రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అయన కోరారు.పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ అధికారులకు అనేకసార్లు వినతులు ఇవ్వడం జరిగిందని కానీ నేటికి సమస్యలు పరిష్కరం కాలేదని,ఇప్పటికైన అర్హులైన రైతులను గుర్తించి వారికి న్యాయం చేయాలనిఅయన కోరారు.పెండింగ్‌లో ఉన్న పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ ఈ నెల 29వ తేదిన ఉదయం 10గంటల 30నిమిషల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ నాయకులు లక్ష్మయ్య,కులసంఘాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు చిన్నయ్య,యువజన సంఘం నాయకులు లక్ష్మణ్,రమేష్, నర్సయ్య, ఆనందం,నర్సిములు,సురేష్,బాలయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మోదీని గద్దె దించకపోతే దేశం అధోగతి

షాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
నరేంద్రమోడీని గద్దె దించకపోతే దశం తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొవల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. మోడీ హటావో దేశం బచావో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం షాబాద్ మండల కేంద్రంతో పాటు కుమ్మరిగూడ, ఆస్పల్లిగూడ, బోడంపహాడ్, మన్మర్రి, సర్దార్‌నగర్,కక్కులూర్, కేసారం అంతారం, సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, గోపిగడ్డ, పోతుగల్ తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మానువాద రాజ్యాంగాన్ని అమలు చేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లు ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఆపాలని, లేనిపక్షంలో సీపీఐ మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కమ్యూనిస్టులు జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమవుతామన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, పేదలు కొనుకునే పరిస్థితులు లేవని, ధరలు అరికట్టలేని ప్రభుత వం గద్దెదిగాల్సి ందేనన్నారు.వ్యవసాయ రంగాన్ని,పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని, దేశ రక్షణ రంగం కూడా ప్రమాదపు అంచుల్లో ఉందన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇంటింటికి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మే15ను వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ రామస్వామి, కో కన్వీనర్ ప్రభులింగం, మండల కార్యదర్శి జంగయ్య,నాయకులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, సుదీర్, సత్యనారాయణ, అంజయ్య, మంజుల, మాధవి, అమృత, మక్బుల్, రుక్కయ్య, మల్లేష్, బాల్‌రాజ్, నారాయణ, శ్యాంసుందర్, నరేందర్ తదితరులు ఉన్నారు.

ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు

రాజీవ్‌రహదారి పక్కనే చెత్త డంపింగ్

-దుర్వాసనతో..కంపు కొడుతున్న వైనం
-తూంకుంట మున్సిపాల్టీ నిర్వాహకంతోనే సమస్య
-కాలనీవాసులతో పాటు వాహనదారులకు దుర్వాసన
-ప్రతి వారంలో రాజీవ్‌రహదారిన సిఎం రాకపోకలు కొనసాగుతున్న సమస్య పట్టని వైనం

తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోనే రాజీవ్‌రహదారికి పక్కనే చెత్త డంపింగ్‌యార్డు అనధికారికంగ ఉండి అభివృద్ధికి విడ్డూరంగ మారిన దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
తూంకుంటలో రాజీవ్‌రహదారి పక్కనే చెత్త డంపింగ్ చేయటం వల్ల కంపు కొడుతున్న పరిస్థితి దాపురించింది. తూంకుంట మున్సిపాల్టీ వారి నిర్వాహకం వల్లనే అనధికారికంగ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసుకోవటం వల్లనే ఈ సమస్య ఏర్పడింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో రాజీవ్‌రహదారికి పక్కనే చెత్తను వేస్తూ డంపింగ్‌యార్డుగా మార్చారు. రాజీవ్‌రహదారిన వచ్చి పోతున్న వాహనదారులకు, పాదచారులకు, పరిసర కాలనీల వారికి కూడ చెత్త డంపింగ్‌యార్డు వల్ల దుర్వాసన, కంపు కొడుతూ ఉన్న పరిస్థితి నెలకొంది. చెత్తను కాల్చివేస్తున్న సమయంలో ఇక పొగలు ఏర్పడి రాజీవ్‌రహదారిన గంటల తరబడి పొగమబ్బులు ఏర్పడిన దాఖలాలు కూడ ఉంటాయి. తూంకుంట మున్సిపాల్టీ అభివృద్ధికి ఈ డంపింగ్‌యార్డు విడ్డూరంగ మారింది. తూంకుంట రాజీవ్‌రహదారిననే వారంలో సిఎం కెసిఆర్ రెండు,మూడు సార్లు దాదాపుగ తన వ్యవసాయ క్షేత్రానికి (ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు), నగరానికి రాకపోకలు నిర్వహిస్తూ ఉంటారు. పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు కూడ వివిధ ప్రాంతాల నుంచి నగరానికి రాజీవ్‌రహదారిన రాకపోకలు నిర్వహిస్తూ ఉంటారు. లక్షల రూపాయలు చెల్లించి తొలగించిన చోటే మళ్లీ చెత్తను వేస్తూ ఉండటంతో నిధులు వృధాగ ఖర్చు చేస్తున్నట్లు చెప్పవచ్చు. డంపింగ్‌యార్డును అనధికారికంగానే కొనసాగించటంతో తరుచూ చెత్తను డంప్ చేయటం వల్ల పరిసర ప్రాంత కాలనీల ప్రజలకు శాపంగ మారింది. సమీపంలోనే రామచంద్రమిషన్ కాలనీ, డోమస్ కాలనీ, సమీపంలోనే రిసార్టులు, చేరువలోనే ఆలయంకు వెళ్లె ద్వారం ఉండటం రాకపోకలు నిర్వహించే వారికి చెత్త డంపింగ్ ఓ సమస్యగా ఇబ్బందిరకంగ మారింది. అయితే ఈ చెత్త డంపింగ్ గురించి ప్రజాప్రతినిధులు కూడ చర్చించిన దాఖలాలు కూడ లేవని స్పష్టం అవుతుంది. అధికారులు కూడ ఈ విషయంలో ఇష్టానుసారంగ వ్యవరిస్తున్నారన్న ఆరోపణలు కూడ వినిపిస్తున్నాయి. ఎలాంటి దుర్వాసనలు రాకుండ కూడ ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్న విమర్శలు కూడ ప్రజల నుంచి వినపడుతున్నాయి. తూంకుంట మున్సిపాల్టీకి ప్రత్యేకంగ డంపింగ్‌యార్డుకు స్థలం కేటాయించి రాజీవ్‌రహదారి పక్కన చెత్త వేయకుండ తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్పష్టం చేస్తున్నారు. చెత్తడంపింగ్ నిల్వల వల్ల రాజీవ్‌రహదారిన నామమాత్రంగ పర్దలు కట్టటం అవి కూడ నిలకడగా ఉండకపోవటంతో అందరికి ఇబ్బందికరంగ మారింది. ఈ విషయంపై వెంటనే తూంకుంట మున్సిపాల్టీ ప్రజాప్రతినిధులు, కమిషనర్,సంబంధిత అధికారులు స్పందించి చెత్త డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తూంకుంట మున్సిపాల్టీకి సంబంధించి చెత్త కోసం ప్రత్యేకంగ డంపింగ్‌యార్డుకు మరో చోట ప్రత్యామ్నాయంగ స్థలం గుర్తించి తరలించటానికి కూడ చర్యలు తీసుకోవటం లేదన్న విమర్శలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. తూంకుంట మున్సిపాల్టీ ప్రజాప్రతినిధులు, కమిషనర్, సంబంధిత అధికారులు చర్చించి ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని పలువురు స్పష్టం చేస్తున్నారు. మున్సిపాల్టీ పాలనగాడి తప్పుతున్నట్లుగా ఉందని ప్రజాప్రతినిధులు ఇటు పట్టించుకోరు..అటు అధికారులు పట్టించుకోరూ ఇదేమి పరిపాలన అంటూ పలువురు వాపోతున్నారు. తూంకుంట మున్సిపాల్టీలో కొనసాగుతుంది అధికారుల పాలననా, ప్రజాప్రతినిధుల పాలననా అంటూ పలువురు ఎద్దేవా చేస్తున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పలువురు స్పష్టం చేస్తున్నారు.

కారు అదుపుతప్పి గోడకు ఢీ

- మహిళ మృతి...
-ఇద్దరికి తీవ్రగాయాలు

పూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
అతివేగంగా కారును నడుపడంతో అదుపుతప్పి రోడ్డు పక్కల ఉన్న హోటల్ గోడను ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఓ మహిళ అక్కడిక్కడే మృతిచెందగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సోమన్‌గుర్తి గేట్ సమీపంలో హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ విఠల్‌రెడ్డి కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా దోమ మండలం పరిదిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన పూరి రమేష్,తన భార్య సుష్మ, కూతురు ప్రణవితో కలిసి గత వారం రోజుల కింద టిఎస్ 34 బి 8989 నెంబరు గల సొంత కారులో విహార యాత్రకు వెళ్లారు.యాత్ర ముగించుకొని బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో హైద్రాబాద్ నుండి పరిగికి బయలుదేవారు.అయితే సుమారు 10 గంటల ప్రాంతంలో పూడూరు మండలం సోమన్‌గుర్తి గేట్ సమీపంలోకి రాగానే డ్రైవింగ్ చేస్తున్న రమేష్ వాహనాన్ని అతివేగంగా నడుపడంతో అదుపుతప్పి రోడ్డు పక్కల ఉన్న హోటల్ గోడను ఢీకొట్టగా కారులో ఉన్న రమేష్ భార్య పూరి సుష్మ (32) కు కాళ్లు,చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందగా,రమేష్‌కు,అతని కూతురు ప్రణవికి తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగ్రాత్రులను చికిత్స నిమిత్తం నగరంలోని గచ్చిబౌలి ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.మృతురాలు సుష్మ తల్లి శోభారాణి పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు కేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

నంగునూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గట్లమల్యాల, ఖాతా, పాలమాకుల, అక్కనపల్లి, కొండంరాజుపల్లి, ఘనపూర్, నంగునూర్, బద్దిపడగ, సిద్దన్నపేట, దర్గపల్లి, జెపి తండాలలో ఐకెపి, పిఎసిఎస్‌ల ద్వారా ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, కామన్ గ్రేడ్‌కు రూ.2040 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, లింగంగౌడ్, బెదురు తిరుపతి, వేణు, పరమేశ్వర్, రవి, ఓజల్,సంతోష్, వెంకటేష్, రాములు, ఎపిఎం అంజనేయులు, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలను పరిశీలించిన ఏడిఎ

చిన్నచింతకుంటలో మామిడి తోటలను పరిశీలించిన ఏడిఎ సురేఖతో పాటు అధికారులు

నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: రెండు రోజులుగా కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు మామిడి తోటలకు, వరి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. గురువారం నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఎ సురేఖతో పాటు ఏడిహెచ్ నర్సయ్య, ఏఓ అనిల్ కుమార్, ఏఈఓ శిరీషా కలిసి నష్టపోయిన పంటలను, మామిడి తోటలను పరిశీలించారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, కాజిపేట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న వరిపంటలను, మామిడి తోటలను వారు సందర్శించి పరిశీలించారు. సుమారు 180 ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలి పోయి మామిడి తోట యాజమానులకు తీవ్రంగా నష్టం కలిగింది.కాగా ఈ గ్రామాల్లో కొంత మేర వరి పంటలకు స్వల్పంగా నష్టం కలిగిందని వారు తెలిపారు.

పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దు : ఎంపిపి

వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న నాయకులు

కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : వడగండ్ల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులు ఆధైర్య పడవద్దని ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య అన్నారు. గురువారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మాత్‌పల్లి, మర్పడ్గ, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లోని వర్షానికి రాలిపోయిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకునేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంటల నష్టాన్ని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించేల కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, ఎంపిటిసి పత్తి అంజనేయులు, ఎఈఒలు విష్ణు, రమ్య, నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పూల్లూరి యాదగిరి, ఆత్మ కమిటి డైరెక్టర్ పాల శంకర్, బొంతల శ్రీనివాస్‌రెడ్డి, కోరె చరణ్, కర్ణాకర్, లింగం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా లకుడారంలో సహితం ఎఈఒతో కలిసి గ్రామ రైతు కో ఆర్డినేటర్ కాన్గుల కర్ణాకర్ పంటలను పరిశీలించారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

నష్టపోయిన వరి పంటను పరిశీలిస్తున్న తహసీల్దార్, అధికారులు

మిరుదొడ్డి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : వడగళ్ళ బారిన పడి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకుంటుందని వైస్ ఎంపిపి పోలీసు రాజులు అన్నారు. ఇటీవల వడగళ్ళ బారినపడి దెబ్బతిన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో తహశీల్దార్ ఉదయశ్రీ, వ్యవసాయ అధికారి మల్లేశం, సర్పంచ్ కిష్టయ్యతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులు భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను వ్యవసాయ అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిలీప్, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కోహెడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : వడగళ్ళవానతో నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి అదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు ఖ్మకం వెంకటేశం డిమాండ్ చేశారు. గురువారం ఇటీవల కురిసిన అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయలు, మామిడి తోటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి అదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం బిజెపి రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అకాల వర్షంతో చేతికందిన పంటలు పూర్తిగా నష్టపోయి రైతులు మరింత అప్పుల్లోకి వెళ్లారని తెలిపారు. అకాల వర్షం మూలంగా పంటలు నష్టపోయిన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను అదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సయ్య, రమేష్, శ్రీనివాస్, రజినీకాంత్‌రెడ్డి, జగన్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శేఖర్, లింగయ్య, రాంచంద్రారెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, రాజుచారి, తిరుపతిరెడ్డి, సాగర్‌గౌడ్, శ్రీకాంత్, సంజీవరెడ్డి, బాపురెడ్డి, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

-బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి..

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

అకాల వర్షానికి కళ్ళాల్లో కడగండ్ల పాలైన అన్నదాతలకు ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా రూ. 10 వేల పరిహారం కాకుండా రూ. 50 వేలు చొప్పున అందించాలని బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి తహసీల్ కార్యాలయంలో ఇచ్చిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన పంటలతో నష్టపోయిన రైతాంగానికి మద్దతు ధరకు పాడైన ప్రతీ గింజను సత్వరమే కొనుగోలు చేయాలన్నారు.అలాగే, రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు పంటలు నష్టపోయి ఆందోళన చెందుతుంటే ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆర్భాటాలతో దావత్‌లు,సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వ ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమే రైతులు నష్టపోయేందుకు కారణమన్నారు. 15 రోజుల ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుంటే 70శాతం వరకు రైతులు పంటలను అమ్ముకునే వారన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తే వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. రైతుల విషయంలో ఎమ్మెల్యే రాజకీయాలు చేయకుండా కొనుగోలు కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులతో పాటు కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదర బోయిన వేణుయాదవ్, నాయకులు సంపత్‌నాయక్, పోలోజు రవీందర్, లక్ష్మన్, రాంప్రసాద్, రాజేం దర్, వెంకటేష్, శ్రీనివాస్,మల్లేశం,అక్కు శ్రీనివాస్, రైనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్

తగాదాలకు వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దు : ఎస్ఐ

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : చిన్న చిన్న అస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని..ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మార్చేస్తాయని హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ అన్నారు. సీపీ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏదైనా ఒక పని చేసే ముందు ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆవేశంలో చేసే పనులతో అనర్థాలు ఎక్కువ ఉంటాయన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ అసాంఘీక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసుకు సమాచారం అందించాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎలాంటి పని ఉన్న నేరుగావచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసుస్టేషన్ అంటే బయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపిటిసి శ్రావణి, ఏఎస్ఐ, ప్రజలు, పోలీసు సిబ్బంది, కళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సిఎం కెసిఆర్

వర్గల్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త): పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం జబ్బాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నాగరాజు అకాల వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వారి కుటుంబానికి రూ.95వేల చెక్కు పంపిణీ చేసినట్లు తెలిపారు. జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, జబ్బాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు కష్టం వర్షార్పణం

శాలీపేటలో దెబ్బతిన్న వరి పంటను పరిశిలిస్తున్న ఏవో లక్ష్మీ ప్రవీణ్

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త: ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంటలు వర్షానికి దెబ్బతిని రైతన్న తీవ్రంగా నష్టపోయాడు. గురువారం మండల పరిధి శాలీపేట, మదూర్,గజగట్లపల్లి గ్రామాలలోని దెబ్బతిన్న వరి పంటలను ఏవో లక్ష్మీ ప్రవీణ్ పరిశిలించారు. మండల వ్యాప్తంగా 431 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టాన్ని అంచానా వేసి ఉన్నత అధికారులకు నివేదిక అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈవోలు శ్రీనివాస్, మౌనిక,రైతులున్నారు.

నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త: మండల పరిధి టీ మాందాపూర్ గ్రామంలో బాలవికాస వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని సర్పంచి బిక్షపతి గౌడ్ గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు శుద్ధి నిటిని సేవించాలంటే మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకునే వారని, నీటి శుద్ధి యంత్రం ఏర్పాటుకు కృషి చేసిన బాల వికాస అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచి మహేందర్, బాలవికాస అధికారులు పాల్గొన్నారు.

మాందాపూర్‌లో నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి బిక్షపతి

అప్పాజీపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్న పోలీసుల దృశ్యం

అప్పాజీపల్లిలో కార్డెన్ సెర్చ్.. 11 వాహనాలు సీజ్

కొల్చారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: మండలంలోని అప్పాజీపల్లిలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ విజయ్, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలోని ఇండ్లను, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను పరిశీలించారు. పత్రాలు లేని 11 వాహనాలను పోలీసులు సీజ్ చేసి పోలీసు ఠాణకు తరలించారు. ఎస్పి రోహిణి ప్రియదర్శిని సూచనలు మేరకు అప్పాజీపల్లిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పోలీసులు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు స్నేహ పూరిత వాతావరణం ఉన్నప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని, ఫలితంగా నేరాలు అదుపులో ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు విధిగా వాహన చోదకులు పాటించాలని, పత్రాలు లేనిదే వాహనాలను రోడ్డుపైకి తీసుకురావద్దని, చిన్నారులకు వాహనాలు నడిపేందుకు ఇవ్వకూడదని సూచించారు. హెల్మెట్ వినియోగించి వాహనాన్ని తోలాలని, ప్రమాదం జరిగితే ప్రాణాలకు ముప్పు ఉండే అవకాశాలు ఉండవని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలతో మూలంగానే అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, తమ కోసం ఇంట్లో వారు ఎదురుచూస్తూ ఉంటారన్న విషయాన్ని వాహన చోదకులు గుర్తించుకుని జాగ్రత్తగా వాహనాన్ని తోలాలన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు తగ్గడం తథ్యమన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పత్రాలు లేని 11 వాహనాలను సీజ్ చేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో హవేల్ మిన్పూర్ ఎస్ఐ శేఖర్, పాపన్నపేట ఎస్ విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది దయానంద్‌తో పాటు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చిన్నశంకరంపేటలో ఆమె మాట్లాడుతూ 2019లో పంచాయతీ కార్యదర్శులుగా నియమించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం భాదాకరం అని అన్నారు. నేటి నుండి చేపట్టే పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఆమె మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పురస్కారం అందుకున్న బండారి గంగాధర్

శివ్వంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్‌కు మరో గౌరవం దక్కింది. వివరాలు ఈ విధంగా ఉండే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండారు గంగాధర్‌ను గౌవరిస్తూ డా,,బిఆర్ అంబేద్కర్ సేవా పురస్కారానికి ఎంపీక చేయడం జరిగింది. రాష్ట్ర రాజధాని హైదరబాద్ నగరంలోని శ్రీ త్యాగరాయ గాన సభ వేదికపై రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతులమీదుగా బండారి గంగాదర్ పురస్కారాన్ని అందుకున్నారు. బండారు గంగాధర్ సమాజానికి అందిస్తున్న నేటి సమాజంలో వెల కట్టలేనివని బండ శ్రీనివాస్ మాట్లాడుతూ గంగాధర్‌ను అభినందించారు. సేవ కార్యక్రమాలను ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని, గంగాధర్ మంచి సేవా సంకల్పం గల వ్యక్తి అని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల విద్యాకమిటి చైర్మన్ మధు,శంకర్, నాగరాజు, విష్ణు ఉన్నారు.

భగీరథునికి ఘన నివాళి

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 27, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం అంబాజీపేటలో సాగర సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం ఘణంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

అంబాజీపేటలో భగీరథ మహర్షికి నివాళులర్పిస్తున్న సాగరసంఘం సభ్యులు

రైతులను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం

బిజెపి నేత, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

రెండురోజులుగా కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను కెసిఆర్ ప్రభుత్వం గాలికి వదిలేశారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు, రైతులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండురోజులుగా కురిసిన ఈదురుగాలలుతో రైతులు పండించిన పంటల్లో తీవ్రంగా నష్టం కలిగిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా నష్ట పరిహారం చెల్లించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రైతులను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ మహరాష్ట్రలోని ఔరంగాబాద్ లోని రైతులకు అన్నివిదాల రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 9 లక్షల ఎకరాల్లో పంటలు నష్టం కాగా కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రైతులకు ఒరగబెట్టిందేమి లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు పంట నష్ట పరిహారం లబించేదిన్నారు. అంతేగాక కెసిఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తు రైతుల, దళితుల భూములను ప్రాజెక్ట్‌ల పేరుతో లాక్కుంటున్నారని అన్నారు.

మాట్లాడుతున్న మురళీయాదవ్

రైతుల కోసం వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించని ఎడల బిజెపి పార్టీ ఆధ్వర్యం లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్‌లు ఎరుకలి యాదగిరి, బుచ్చెష్ యాదవ్, నాయకులు రమేవ్‌యాదవ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. మండల పరిధిలోని రామ్‌సాగర్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం సర్పంచ్ తాడూరి రవీందర్‌తో కలిసి అవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ దళితుల కోసం పాటుపడ్డ వ్యక్తి కాదని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డటువంటి గొప్ప మేధావి అన్నారు. అంబేద్కర్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, కెవిపిఎస్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగళ్ల పరమేశ్వర్, దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, లింగంపల్లి కవితా కనకరాజు, డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, సనాది భాస్కర్, బాలకిషన్,నవీన్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మురళీయాదవ్

నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: మండలంలోని కొండాపూర్ గ్రామంలో శ్రీపెద్దమ్మతల్లి జాతరను గ్రామస్తులు నిర్వహించారు. గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించయుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ ప్రజలతో పాటు ప్రజలందరిని పెద్దమ్మ తల్లి చల్లంగా చూడాలని ఆమెను వేడుకున్నారు. పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, సర్పంచ్ శివకుమార్, నర్సాపూర్ మున్సిఫలన కౌన్సిలర్ లు బుచ్చెష్‌యాదవ్, ఎరుకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణ కోసమే కంటివెలుగు : ఎమ్మెల్సీ

కొండపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : అ ంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలంలోని మాత్‌పల్లిలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ, సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి మాట్లా డారు. రా ష్ట్రంలో కంటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేసుందన్నారు. ప్రజలు కంటివెలుగు శిబిరాన్ని సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. కంటివెలుగులో పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు, కంటిఅద్దాలు పంపిణీచేయడం జరుగుతుందని చెప్పారు. ఆవసరం ఉన్న వారికి కంటి అపరేషన్‌లు ఉచితంగానే చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, ఎంపిడిఒ రాంరెడ్డి, మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్, పిటి వెంకటపూర్ సర్పంచ్ స్వామి, ఎపిఎం శ్రీనివాస్, కార్యదర్శి ఆశ్రఫ్, ఉప సర్పంచ్, వైద్య సిబ్బంది డాక్టర్ స్నేహ, ఎఎన్ఎంలు లలిత, నాగలక్ష్మి, ఆశా వర్కర్లు లావణ్య, కవిత, విజయ, వార్డు మెంబర్లు, సిసి యాకుబ్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త : కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సర్పంచ్ పిల్లి మాదవిరాజయ్య, ఎంపిటిసి పూల విజయబాలయ్య అన్నారు.గురువారం కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకుని ఉచితంగా మందులు అద్దాలుపొందాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ రమాదేవి, కార్యదర్శి తిరుపతి, ఆశాకార్యకర్త

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

తలకొండపల్లి ఏప్రిల్27,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి యాదవ సోదరులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ప్రతి లబ్ధిదారుడు 43వేల 750రూపాయలను అకౌంట్లో జమ చేసుకోవాలి లబ్ధిదారునికి ఇస్తున్న మొత్తం రవాణాతో కలిపి 175000రూపాయలు ఇవ్వడం జరుగుతుందని 20 గొర్రెలు ఒక పొట్టేలు రెండో విడత 43 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి కెసిఆర్ ,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో కురుమ యాదవులు బలోపేతం కావాలని ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమానికి గొల్ల కురుమలు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బీరప్ప గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కెంచ రమేష్ కురుమ,పశువైద్యాధికారి డాక్టర్ ఆగ్నేష్,కార్యదర్శి పాండు రంగయ్య యాదవ్,సభ్యులు పిప్పళ్ల శివశంకర్,ఇమిడి మహేష్,తోట శ్రీనివాస్ గౌర లింగం,మరియు గోరిగే రాములు,వెంకటయ్య,బండ ఐలయ్య, శ్రీశైలం, ఆంజనేయులు,దశరథం,హుస్సేన్,సాయిలు,పెంటయ్య,చంద్రయ్య,తపాల్గొన్నారు.

టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని రాష్ట్రపతికి లేఖ



తలకొండపల్లి ఏప్రిల్27,ప్రభాతవార్త :
టిఎస్‌పిఎస్‌సీ బోరును ప్రక్షాళన చేయాలని ఎన్ఎస్‌యుఐ నాయులు డిమాండ్ చేశారు.గురువారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్ ,జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు టిఎస్‌పిఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేయాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మకి ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ సారధ్యంలో ఎన్ఎస్‌యుఐ బృందం తలకొండపల్లి పోస్ట్ ఆఫీస్ నుండి రిజిస్టర్ పోస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు చంద్రకుమార్, మల్లేష్, రామ్, మధు,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కొనసాగుతున్న విఓఎల సమ్మె

తలకొండపల్లి ఏప్రిల్27,ప్రభాతవార్త : తలకొండపల్లి ఐకేపి కార్యాలయంలో పనిచేస్తున్న విలేజీ ఆర్గనైజేషన్ ఆసిస్టెంట్ సమ్మే గురువారంతో 11వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారి న్యాయమైన డిమాండ్‌లను నేరవేర్చాలని మోకాళ్లపైన కుర్చుని సమ్మె చేశారు.ఈ సమ్మెలో విఓఎల మండల ప్రెసిడెంట్ బాలకిష్టయ్య,అరుణ, నర్సింహా, యాదయ్య, కల్పన,గ్రామ సంఘాల విఓఎలు,తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితోనే ఆనంద జీవితం

కొత్తూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
స్వయం ఉపాధితోనే మెరుగైన జీవనమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్ తెలిపారు. కొత్తూర్ పురపాలికలో దర్గా రోడ్డులో రానా నూతన టీ పాయింట్ అండ్ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొన్ని టీ పాయింట్ ప్రారంభించారు. ఈసందర్భంగా దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ.... ఉద్యోగ జీవనం కంటే స్వయం ఉపాధితో మెరుగైన జీవనం సాధ్యమన్నారు. ప్రోపైటర్ రానాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు జయమ్మ జనార్దన్‌చారి, ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్, బాబునాయక్, బ్యాంక్ సురేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

పగుడాల శ్రీశైలంకు వైదిక పురోహిత శిరోమణి బిరుదు ప్రదానం

శ్రీశైలంను సత్కరిస్తున్న దృశ్యం

శంషాబాద్ ఏప్రిల్27,ప్రభాతవార్త : శంషాబాద్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రధాన పూజారి శివ శ్రీశైలంకు వైదిక రంగంలో చేసిన సేవలకు గాను శ్రీ శోభాకృత నామ సంవత్సర ఉగాది పురస్కారాలు,శ్రీ అది శంకరాచార్యులు జయంతిని పురస్కరించుకొని ఈ బిరుదును ప్రధానం చేశారు.శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో శ్రీశైలం చేస్తున్న సేవలను భక్తులకు అందిస్తున్న సేవలను గుర్తించి బిరుదు ప్రధానం చేసినట్లు తెలిపారు.రాజదాని నగరంలోని బొగ్గులకుంటలో జరిగిన కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు సముద్రాల వేణుగోపాలచారి,తెలంగాణ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ దేవి ఉపాసకుడు దైవజ్ఞ శర్మ,డాక్టర్ మహంతయ్య స్వామి చేతుల మీదుగా బిరుదును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పగడాల శివ శ్రీశైలం మాట్లాడుతూ...ఈ బిరుదుకు తనను ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.దీని ద్వారా తనపై మరింత గురుతార బాధ్యత పెరిగిందని భక్తులకు హిందూ ధర్మం శాస్త్రం ప్రకారం మరింత మేలైన సేవలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళనకు రాష్ట్రపతికి లేఖలు

ఆమనగల్లు, ఏప్రిల్27, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలోని టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో లేఖలు రాసి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కార్యాలయానికి గురువారం పోస్టు చేశారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్రశాఖ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశానుసారం మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎండీ ఫరీద్ నేతృత్వంలో ఆశాఖ ప్రతినిధులు లేఖ రాసి స్థానిక పోస్టాఫీసు లెటర్ బ్లాక్స్‌లో వేశారు. ఈసంధర్భంగా ఎండి ఫరీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు దగాపడుతున్నారని, ఉద్యోగాల కొరకు రాత్రిభవళ్ళు కష్టపడి సన్నదం అయితే టిఎస్‌పిఎస్‌సి బోర్డు అవకతవకలు, అసమర్థ నిర్వహణతో ప్రశ్నపత్రాలు లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని, దీంతో నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ళు చల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్ట్రంలో పేపర్ లీకేజీల సంఘటనలు జరిగాయని ఆరోపించారు. నిరుద్యోగులకు భవిష్యత్తులో న్యాయం జరగాలంటే టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళణ చేయవలసిన అవసరం ఎంతైన ఉందని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అబేద్, శివ, ఈశ్వర్, నవేద్ తదితరులు ఉన్నారు.



రాష్ట్రపతికి రాసిన లేఖను ప్రదర్శిస్తున్న ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఫరీద్

జిల్లాకు 42వేల గొర్రెల పంపిణీ పథకం యూనిట్లు

-జిల్లా పశుసంవర్ధకశాఖా అధికారి డా.అంజిలప్ప

ఆమనగల్లు, ఏప్రిల్27, ప్రభాతవార్త:
గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణి పథకం క్రింద జిల్లా 42వేల పైగా యూనిట్లు మంజూరయ్యాయని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ అంజిలప్ప తెలిపారు. మొదటి విడత క్రింద ఇప్పటికే 11685 యూనిట్లు మంజూరు చేశామని, త్వరలోనే రెండవ విడత క్రింద మరో 30343 యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక భవనంలో గురువారం గొర్రెల పంపిణి పథకం రెండవ విడత కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ అంజలప్పతోపాటు చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ దుడ్డు కృష్ణయాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆమనగల్లు మున్సిపాలిటీ శ్రీకృష్ణ గొర్రెలకాపరుల సహకార సంఘం సభ్యులు అవగాహన కార్యక్రమంలో పాల్గొనగా జిల్లా అధికారి గొర్రెల పంపిణి కార్యక్రమం రెండవ విడతపై అవగాహన కల్పించారు. ఆమనగల్లు మండలానికి చెందిన గొర్రెల కాపరులకు 1080 యూనిట్లు మంజూరు కాగా మొదటి విడత క్రింద 400మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణి చేసినట్లు ఆయన వివరించారు. రెండవ విడత క్రింద మిగిలిన 680 యూనిట్లకు వాటిని పంపిణి చేస్తామన్నారు. గొల్లకుర్మలు గొర్రెల పంపిణి పథకంను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మూగజీవాల సంరక్షణకు సంబంధిత యాజమాన్యులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, నట్టల నివారణ, గాలికుంటు వ్యాధుల బారిన పడకుండా పశువులను రైతులు తగిన జాగ్రతలతో కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పర్వతాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డా.అంజిలప్ప

సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలి : అంజయ్య

కూలీలతో మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అంజయ్య

యాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించి ప్రతి వారం పే స్లిప్‌లు ఇచ్చి వారం వారం బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు గత ఐదు వారాల నుండి డబ్బులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన మార్పులు కూలీలకు శాపంగా మారాయన్నారు. గతంలో ఉన్న అవకాశాలు సమ్మర్ అలవెన్స్, వాటర్ బిల్, గడ్డపార మొన డబ్బులు, ప్రయాణ చార్జీలు తగ్గించారన్నారు. దీనికి తోడు ప్రతి వారం డబ్బులు చెల్లించకపోవడంతో రోజువారీ అవసరాలు తీరక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామానికి 20 పనులే చేయాలని నిబంధన వచ్చిందన్నారు. గతంలో గ్రూప్‌ల ప్రకారం డిమాండ్ పెట్టుకుంటే గ్రూప్‌ల వారీగా పని కల్పించేవారని, గ్రూప్‌లు రద్దు చేయడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెండు పూటలా ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు చేయించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కూలీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, గోపాల్, చెన్నారెడ్డి, రాములు, పారేష జంగయ్య, నర్సింహ, పద్మ, మల్లయ్య, లక్ష్మమ్మ, మహేందర్, జంగమ్మ, మల్లయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, అలివేలు, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

హలో బహుజన ఛలో హైద్రాబాద్

-మే 7న తెలంగాణ భరోసా సభకు మాయవతి రాక
-లక్షలాదిగా తరలిరండి
: బిఎస్పి రాష్ట్ర కార్యాదర్శి విజయ్ ఆర్యాక్షత్రియ

మొయినాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
బహుజనులంతా ఏకమైయే సమయం వచ్చిందని, మే 7న హైద్రాబాద్‌లో జరిగే తెలంగాణ భరోసా సభకు చేవెళ్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని తెలంగాణ బిఎస్పి రాష్ట్ర కార్యాదర్శి విజయ్ ఆర్యా క్షత్రియ పిలుపునిచ్చారు, గురువారం విజయ్ ఆర్యా వార్త పత్రికతో మాట్లాడుతూ, ఈ దేశానికి కాబోయే ప్రధానమంత్రి బేహెన్జి మాయవతి రాక కోసం తెలంగాణ నేల ఎదురుచుస్తుందని, మే నెలలో జరగబోయే, తెలంగాణ భరోసా సభకు ముఖ్య అతిధిలుగా విచ్చేయుచున్న మాయవతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర బిఎస్పి పార్టీ అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ ఉద్యోగ రాజినామ ,నిరుద్యోగులకు భరోసా, బహుజనమేదావి చరిష్మతో తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి పార్టీ రోజు,రోజుకు ప్రజల మన్నలను పోందుతుందన్నారు, తెలంగాణలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే పదవులను అనుభవించడంమే కాకుండా, ఏ తెలంగాణ కోసం బహుజన పేదబిడ్డలు మరణించారో వారి యొక్క ఆత్మల గోష తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలను చూసి సిగ్గుపడుతున్నాయన్నారు, తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, ప్రజాదనాన్ని ప్రాజెక్టుల పేరుతో దోచుకోని, ప్రజల అవసరాలను కాకుండా కమీషన్‌ల కు లోబడి అవసరములేని వాటిని నిర్మిస్తు, విధ్యా, వైద్యం, ఉద్యోగాల పై కాకుండా, ఉచ్చితాల పేరుతో రాష్ట్రాన్ని ఒక కుటుంబం మాత్రమే దోచుకుంటుందని ఆరోపించారు, ఆనాడు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, కేసిఆర్ పాలనలో అస్వవ్యస్థమైందన్నారు, తెలంగాణ భరోసా ఇవ్వడానికి మాయవతి వస్తున్నారన్నారు, మే 7న జరగభోయే సభను విజయవంతం చేయాలని, లక్షల మంది బహుజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి హైద్రాబాద్‌ను నిలీజెండాలతో కమ్మేయాలని పిలుపునిచ్చారు, రాబోయే ఎన్నికల్లో బహుజనుల సత్తాఎంటో చూపించాలన్నారు, బిఎస్పి నాయకులు ఆయా మండల కన్వినర్‌లు, నియోజకవర్గ అధనయక్షులు కంటిమీద కునుకులేకుండా పనిచేస్తున్నారని, రాబోయే బహుజన రాజ్యానికి హైద్రాబాద్ సభతోనే ముహుర్తం ప్రారంభమౌతుందన్నారు.

తూంకుంట మునిపాలిటీలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర

-పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డుల్లో (గ్రామాల్లో) కాంగ్రెస్ పార్టీ హాథ్‌సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఇంటింటా పర్యటించి పాదయాత్ర చేసి ఎఐసిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఎలిగలగూడ, ఉప్పరిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ హాథ్‌సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగ ఆయన పాదయాత్రను పార్టీ నాయకులతో కలిసి చేసి ప్రజలను కలిశారు. గడపగడపకు తిరిగి రాహుల్‌గాంధీ పంపిన సందేశాన్ని ప్రజలకు కరపత్రం ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడ పాల్గొని ప్రజల కు ఆ సందేశాన్ని వివరించారు. ఎఐసిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వివరించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపించే విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని, వారి ఆశలను వమ్ము చేయకుండ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రగతిపథంలో నిలుపుతుందని హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలతో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. వారి ఆశలు నీరుగారుతున్నట్లు ఆగమ్మఘోచరంగ మారుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిక ధరలతో ప్రజలు ఆర్థికంగ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన అండగా ఉంటుందని హరివర్ధన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి జి.సురేందర్‌ముదిరాజ్, మేడ్చల్ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, భూషణం, జనార్దన్‌రెడ్డి, ఎంసిపల్లి వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల నాయకులు తుంకి బిక్షపతి, జిల్లా నాయకులు షఫీయుద్దీన్, మున్సిపల్ బిసిసెల్ పార్టీ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ, కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, కాంగ్రెస్ కోశాధికారి చింతల నర్సింహ్మారెడ్డి, ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి తిగుల్ల దర్శన్‌గౌడ్, గంధం పాండుగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్.శ్రీనివాస్, ఎన్.మల్లేశ్‌గౌడ్, సత్యనారాయణ, మహేశ్, నాగరాజు, కిట్టు, బాలకృష్ణ, మల్లేశ్, హరిబాబు, ఈశ్వర్, సత్తయ్య, పురుషోత్తం, రాజు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఎలిగలగూడలో హాథ్‌సేహాథ్ జోడో యాత్ర సందర్భంగ ఇంటింటి తిరిగి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సందేశాన్ని వివరిస్తున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వలువురు నాయకులు

నవోదయ ప్రవేశపరీక్షపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు నవోదయ పరీక్షపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్,ఏప్రిల్27,ప్రభాతవార్త ః
కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళశాలలో నవోదయ ప్రవేశ పరీక్షపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.ఈ నెల 29వ తేదిన నిర్వహించే నవోదయలో సీటు మీదే తడబాటు వద్దు లక్ష్యమే ముద్ధు అని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతికుమార్ అన్నారు. జాతీయ విద్యావిధానాన్ని అనుసరించి కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం గ్రామీణ నిరుపేద విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన కార్పోరేట్ స్థాయి ఉచిత విద్యాకు చక్కటి ఆవకాశం అన్నారు.విద్యార్థులు సరైన సమాధానాలను గుర్తించి నీలి,నలుపు బాల్‌పెన్నులను మాత్రమే ఉపయోగించాలి.సమాధానంను రాసిన తర్వత మార్చడం,దిద్దడం చేయకూడదు.పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట సమ యం ముందుగానే చేరుకోవాలని అన్నారు.విద్యార్థులు హాల్‌టీక్కెట్, ప్యాడ్, నీలి,నలుపు పెన్నులు మాత్రమే పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్ళాలి అన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టు ప్రారంభించిన పోలీస్‌లు

-వాహనాల తనిఖీ నిర్వహణ

కొడంగల్,ఏప్రిల్27,ప్రభాతవార్త ః
వికారాబాద్ జిల్లా ఎస్‌పి ఎన్ కోటిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ రవిగౌడ్‌తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న రావులపల్లి,ముదోల్ పోలీస్ స్టేషన్ సరిహద్దులో ఉన్న కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులపల్లి గ్రామం వద్ద ఒక హెడ్‌కానిస్టేబుల్,ఇద్దరు కానిస్టేబులతో చెక్‌పోస్టును ప్రారంభించి వాహన తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.

చెక్‌పోస్టును ప్రారంభించిన పోలీస్‌లు.

ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు అశోక్‌కు కళా రత్న అవార్డు

-ఆటపాటలతో దండోరా ఉద్యమానికి నాంది

ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్‌కు కళారత్న అవార్డు అందుకుని అభినందనలు అందుకున్న దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆటపాటలతో దండోరా ఉద్యమానికి నాంది పలుకుతూ ముందుకు సాగుతున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ (దేవరయాంజాల్) కళారత్న అవార్డును అందుకోవటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగ కళారత్న అవార్డును అందుకున్నారు. ఎన్.వై.అశోక్ సోదరుడు స్వర్గీయ ఎన్‌వై.గిరి ప్రజా ఉద్యమంలో సమాజంలో అన్ని వర్గాలకు ప్రజలకు ఏకతాటికి తీసుకవచ్చి తన ఆటపాటలతో దండోరా ఉద్యమానికి పురుడు పోశారని,ఆయన ఆశయ సాదన కోసం ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ ముందుకు వెళ్తు ఆటపాటలతో అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ దండోరా ఉద్యమాన్ని ముందుకు తీసుకవెళ్లటానికి కృషి చేస్తున్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆశీస్సులతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగ డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కొప్పుల ఈశ్వర్, కన్వీనర్ మేడి పాపయ్య, గజ్జల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఎన్.వై.అశోక్ కళారత్న అవార్డును అందుకోవటం జరిగిందని చాలా సంతోషంగ ఉందని, అందరి అభిమానాలు అందుతున్నందుకు ఆ మహానీయుల ఆశయసాధనకు ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తానని ఎన్.వై.అశోక్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ కళారత్న అవార్డును అందించటంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని వారి ఆశయ సాదన కోసం కళారంగంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తానని ఎన్.వై.అశోక్ తెలిపారు.

స్వరాజ్య పాదయాత్ర గోడ పత్రిక విడుదల

చౌదరిగూడలో గోడ పత్రిక విడుదల చేస్తున్న డిఎస్‌పి నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికను డిఎస్‌పి రాష్ట్ర నాయకుడు బిక్షపతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసి, ఎస్సి, ఎస్‌టి మైనారిటి వాట వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే నిర్వహించిన 10వేల కిటోమీటర్ల పాద యాత్ర ముగింపు కార్యక్రమం ఈ నెల 30వ తేదిన హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మండల అధ్యక్షుడు శ్రీను, నరసింహా, చెన్నయ్య ఉన్నారు.

గ్రామాలాభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

శంకర్‌పల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని శంకర్‌పల్లి మండల పరిషత్ అధ్యక్షులు ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చందిప్ప గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో మురికి కాలువ నిర్మాణాలు, సీసీ రోడ్ల పనులు జరిగాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చేకూర్త గోవిందమ్మగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వప్నమోహన్, ఎంపీటీసీ దయాకర్‌రెడ్డ

పేదల పాలిట వరం సిఎం రిలీఫ్ ఫండ్

-జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

చెక్కును అందజేస్తున్న జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

దారూర్ ఏప్రిల్27,ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ధారూర్ మండలం దోర్నాల గ్రామానికి చెందిన జుబేదాబేగంకు 30వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వండ్ల నందు ,నర్సాపూర్ వార్డు సభ్యులు ప్రకాష్‌తో కలిసి ఆమె అందజేశారు.ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు.ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోపడుతుందని తెలిపారు.

రూపురేఖలు మారనున్న నందిగామ హైస్కూల్

-ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా పథకం వర్తింపు

-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

పిఎంఎస్ఆర్ఐ పథకానికి ఎంపికైన నందిగామ హైస్కూల్

నందిగామ ఏప్రిల్27,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపురేఖలు త్వరలో మారనున్నాయి. ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా పథకానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే పాఠశాలలో అధునాతన మౌలిక సదుపాయాలను కల్పించే మార్గం పిఎంఎస్ఆర్ఐ పథకం ద్వారా సుగమమైయింది.ఈ పథకం వర్తింపుతో ఏడాదికి రూ.40లక్షలు విడుదలవుతాయి.ఈ పథకం క్రింద పాఠశాలలో సోలార్ ప్యానల్, ఎల్ఈడి లైట్లు,ప్లాస్టిక్ రహిత వ్యర్థ పదార్థల నిర్వహణ,నీటి సంరక్షణ,పోషకాహార తోటల పెంపకం,పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు చేపడుతారు.పాఠశాలకు మహార్ధశ రానున్నందన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి, దేవల్లే కుమారస్వామి గౌడ్,విద్యాకమిటీ చైర్మన్ రాములు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రగతి కోసం శ్రమించిన హెచ్ ఎం ఏవి దీనేష్,ఉపాధ్యాయులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌లు, అభినందించారు.

గుడి నిర్మాణానికి కెఎస్ఆర్ విరాళం

చౌడపూర్ ఏప్రిల్27,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్,మరియమ్మ దేవాలయాల నిర్మాణం కోసం బిజెపి నాయకులు ,కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తన వంతుగా యాభైవేల రూపాయలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.ఆయన మాట్లాడుతూ...కెఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,ఆలయ నిర్మాణాలను తనవంతుగా సహాయాన్ని అందిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,బిజెపి మండల అధ్యక్షుడు బందెయ్య,సర్పంచ్ వెంకట్ ,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జెఎసి గంగ్య నాయక్,మాజీ డిలర్ వెంకట్,కిషన్ నాయక్,నిల్వ నాయక్,పులి రాములు,జే.వెంకట్,లాలు నాయక్,బుడ్డ గుండ్యా నాయక్,రామల్,కారొబార్ రాంచందర్,కిష్టంపల్లి మాసయ్య,గ్రామ యువకులు, సంతోష్, పాండు,అనిల్,వెంకట్,గాంధీ,గ్రామస్థులు పాల్గొన్నారు.

మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభం

కొత్తూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

వేసవి వేడిని తట్టుకోవడానికి మజ్జిగ, అంబలి చాలా అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్ తెలిపారు. కొత్తూర్ పురపాలకలో ఎస్‌బిఐ బ్యాంకు ముందు సామాజిక సాహిత్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ, అంబలి కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... వేసవి ఎండల విపరీతంగా వేస్తున్న తరుణంలో ప్రజలు వేసవి వేడిని తట్టుకోవడానికి సామాజికి సాహిత్య ట్రస్ట్ వారు ప్రజల కోసం మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం గొప్ప నిర్ణయమన్నారు. మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్ వారికి చైర్‌పర్సన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తూర్‌లో నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది తమ అవసరాల నిమిత్తం వస్తూ ఉంటారని,వారికి ఎండ వేడికి సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటివారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ట్రస్ట్ సభ్యులు బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్, డోలి రవీందర్‌లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కె.శంకర్, కృష్ణ, లిఇజ, బెన్సి, మార్క్, బీషన్ తదితరులు ఉన్నారు.

మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

అందరం పోలీస్ కుటుంబమే

-హోంగార్డు అధికారులతో దర్బార్ కార్యక్రమం

-పాల్గొన్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

హోం గార్డ్ అధికారి నుండి జిల్లా ఎస్పీ వరకు అందరం ఒక్కటే అందరం పోలీస్ కుటుంబంలో భాగమే అని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి గురువారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హోం గార్డ్ అధికారులతో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎస్పీ కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ....హోం గార్డ్ అధికారి నుండి జిల్లా ఎస్పీ వరకు అందరం పోలీస్ కుటుంబంలో భాగమేని హోం గార్డ్ అధికారులు పోలీస్ అధికారులతో సమానంగా విధులు నిర్వహిస్తారని ఏ సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని ,సమస్యలు పరిష్కారం కాకపోతే నేరుగా తాననే కలసి తమ సమస్యలు తెల్పాలని,సక్రమంగా విధులు నిర్వహించే అధికారులకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటాని మనం చేసే ఉద్యోగం చిన్న పెద్ద అనే తేడా ఉండదని మనం చేసే పనే మనకు గుర్తింపు అని అందుకే తాము పని చేసే దగ్గర తమ యొక్క నైపుణ్యాన్ని ప్రతిభను చూపి గుర్తింపు పొందాలని,కష్టపడి పని చేసే వారికి అధికారులు,ప్రజలు అందరూ గుర్తిస్తారని హోంగార్డ్ అధికారులకు ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిపై వెంటనే స్పందించాలని అధికారులకు తెలిపారు.హోంగార్డు అధికారులు నీట్ ఉనిఫాంతో సక్రమంగా క్రమశిక్షణతో విధులలో పాల్గొనాలని,అధికారులు ఆత్మ గౌవరం,ఆత్మ విశ్వాసంతో ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించాలని,ప్రతి ఒక్కరు జిల్లా పోలీస్ శాఖకు మంచిపేరు తెచ్చే విధంగా పనిచేయాలని మహిళా హోం గార్డ్ అధికారులు తాము విధులు నిర్వహించే ప్రాంతాలలో ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.మరియు హోం గార్డ్ అధికారులు తమతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పట్ల జాగ్రత్త ఉండాలని మన ఆరోగ్యమే మహాభాగ్యం అని మంచిగా విధులు నిర్వహించే హోం గార్డ్ అధికారులకు గుర్తించి రివార్డ్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ హోంగార్డ్ అధికారులు తెలిపిన సమస్యలపైనా సానుకూలంగా స్పందించి వెంటనే వాటిని పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం హోంగార్డు అధికారులు మాట్లాడుతూ...హోంగార్డు దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసి తమతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించి తమ సమస్యలను ఓపికగా విని పరిష్కరం చేస్తారని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా జిల్లా హోం గార్డ్ ప్రెసిడెంట్ సుధాకర్,జిల్లా ఎస్పీని శాలువాతో సత్కరించి పూలబోకే అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,ఏఓ వందన,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,కంట్రోల్ రూమ్ ఇన్స్‌పెక్టర్ రంగారెడ్డి,ఐటిసిటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐలు సూరపు నాయుడు,రత్నంలు,ఆర్ఎస్ఐలు సిబ్బంది,హోంగార్డు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మక్తాలో వంతెన రోడ్డు మూసివేశారని ఫిర్యాదు

-కాలువ మీదుగా దారి లేక రైతుల ఇబ్బందులు

మక్తాలో కాలువపై వంతెన రోడ్డును మూసివేసిన దృశ్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ మక్తాలో చేస్తున్న హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్నారని పలువురు వార్డుసభ్యులు, నాయకులు గ్రామ కార్యదర్శి గౌతమికి ఫిర్యాదు చేశారు. కొన్ని దశాబ్దాల కాలం నాటి నుంచి రైతులకు సౌకర్యంగా కాలువ మీద వంతెన (కప్పు) దారిని మూసి వేయడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్వేనంబర్ 879/పార్ట్‌లో హెచ్ఎండిఏ లేఔట్ చేస్తున్నారని నిర్వహకులు నిబంధనలు ఉల్లఘించి పనులు చేపడుతున్నారని వారు పేర్కొన్నారు. వెంచ్‌కు అవసరమైన అప్రోచ్ రోడ్డు లేకున్నా మక్తాలోని కౌసల్య వెంచర్ లింకు రోడ్డును చూపించి లేఔట్ అనుమతి తీసుకున్నారని తెలిపారు. లేఔట్ పక్కన ఉన్న నారాయణరావు చానల్ మూసీ కాలువకు నిర్ణిత 27 అడుగుల సెట్ బ్యాక్ లేకుండా బఫర్ చూపించి పార్కులాగా చేశారని, కాలువపై ఉన్న వంతెన రోడ్డును మూసి వేస్తుండటంతో రైతులకు ఇబ్బంది కల్గుతుందని పేర్కొన్నారు. హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులు భూములు, కాలువలు పరిశీలించకుండా ఎన్ఓసీలు, అనుమతులు జారీ చేయడం సరికాదన్నారు. గేటెడ్ కమ్యూనిటీ కాకున్నా వెంచర్ చట్టూ గోడ నిర్మాణం చేసి గేటు ఏర్పాటు చేశారని సాంకేతిక ఆమోదం తెలుపకుండా నిలిపివేయాలని ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డిలు ఫిర్యాదు చేశారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

కఠోరమైన దీక్షకు,పట్టుదలకు నిదర్శనం భగిరథ మహర్షి అని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు సగర సంఘం నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి బిసి కమిషన్ సభ్యులు మహర్షి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన భావించి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.....మహర్షి భగీరథ పట్టుదలకు నిదర్శనమని,గంగను భువికి తీసుకురావడానికి దీక్ష చేసి సాదించిన మహాపురుషుడని అన్నారు.శ్రమించి సాధిస్తే భగిరథ ప్రయత్నమని అంటూ ఉంటామని దానికి నిదర్శనమే తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన నిరందించే పథకానికి మిషన్ భగిరథ నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...సాంకేతిక పరిజ్ఞానం లేని సమయాల్లో చారిత్రక కట్టడాల్లో సగరులు ముఖ్యపాత్ర పోషించారన్నారు.సగరులకు కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించి ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన అన్నారు. మహర్షి జయంతి ఉత్సవాల్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి రవి,కార్యదర్శి కృష్ణయ్య,మహాత్మ పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,సంగీతపు రాజలింగం,జిల్లా అధ్యక్షుడు జగదీష్,జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు దేవదాస్,ఎంపిపి చంద్రకళ,సగర సంఘం నాయకులు శ్రీనివాస్, రామచంద్రయ్య,మల్లేష్,అనంత రామస్వామి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై సెటైర్లు వేస్తే గుణపాఠం తప్పదు

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్

ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:

కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీని చిన్నచూపుగా మాట్లాడడం సబబు కాదని ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్ అన్నారు. సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో కొలువై ఉందని, వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి తమ సత్తా చాటి విమర్శకుల నోళ్ళు మూయిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడుంది అని అనడాన్ని యువజన కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. దీనికి ఖండనగా గురువారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ విలేకరులతో బిఆర్ఎస్‌పార్టీపై విమర్శలు గుప్పించారు. సొంతపార్టీలో ఉన్న అసమ్మతిని సరి చేయలేని ఎమ్మెల్యే గుర్కా ఇతర పార్టీల బలాబాలాలను బేరీజు వేయడం సరికాదన్నారు. గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీని ఆదరించే ప్రజానీకం ఉన్నందునే కల్వకుర్తిలో రికార్డు స్థాయిలో విజయాలు సాధించిందన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తెరుగాలని సూచించారు. నియోజకవర్గానికి మీరిచ్చిన హామీలు నేటికి నెరవేర్చని మీకు వచ్చే ఎన్నికలలో ప్రజలే గుణపాఠం చెబుతారని, కల్వకుర్తిలో కాంగ్రెస్ సత్తా చూపుతామని రాజశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, జహంగీర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఫరీద్, కార్తిక్, జంగయ్య తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో గురువారం సిఎం ఆర్ఎఫ్ లబ్దిదారునికి ఆమె చెక్కు అందజేశారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన పవన్‌లాల్ ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆసుపత్రి వైద్యఖర్చులు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నారు. మంత్రి మల్లారెడ్డి ద్వారా సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ.27,500లు మంజూరు కావడంతో చైర్‌పర్సన్ పావని యాదవ్ చేతుల మీదుగా లబ్దిదారుడు పవన్‌లాల్‌కు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను తెలంగాణాలో ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు బర్ల రాధాకృష్ణ, నాగభూషణం, రవీందర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు మూసివేయాలని ఏకగ్రీవ తీర్మానం

మేడ్చల్ ఏప్రిల్27,ప్రభాతవార్త : మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగల ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ కుమార్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ దొంగల వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శరత్ వార్డు మెంబర్స్ శివానీ నరసింగరావు,రమాదేవి ,సద్ది వినోద్ యాదిరెడ్డి, చొన్నోల మంజుల ప్రేమ్ సాగర్,దొంగల మమతా మహేందర్ రెడినడ,యునిస్ పాషా,కనగల పద్మారావు,బిల్ కలెక్టర్ ప్రవీణ్,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

మే డే పొస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మేడ్చల్ ఏప్రిల్ 27,ప్రభాతవార్త :

మే డేను విజయవంతం చేయాలని కోరుతూ మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బిఆర్‌టీయూ అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం మే డే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...బిఆర్‌టీయూ ఎల్లప్పుడు కార్మికులకు అందుబాటులో ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రజలకే కాకుండా కార్మికులకు కూడా బంగారు భవిష్యత్తు వచ్చిందన్నారు.కార్మికుల పక్షాన ఎప్పటికప్పుడు ముందుండి నిలబడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్న కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజ్‌గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇంచార్జీ మర్రి రాజశేఖర్ రెడ్డి కార్మికులకు ఎప్పటికి రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. కార్మికులందరూ పాల్గొని మే డేను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్‌టీయూ అధ్యక్షుడు పరమేష్ ముదిరాజ్,మేడ్చల్ పట్టణ స్టాండ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, కార్మికులు కాలేష్,శంకర్, సంతేజ,సాయి,సర్వర్,రమేష్,రాజు,పాల్గొన్నారు

అంబలి కేంద్రాల పరిశీలన

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాలను పాలమురు చారిటెబుల్ ట్రస్టు అధ్యక్షుడు పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి, బీజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్యలు పరిశీలించారు. గ్రామాల్లోని పేద ప్రజలకు పాలమురు చారిటెబుల్ ట్రస్టు ద్వార అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణి చేస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. మండలంలోని కాస్లాబాద్, ఎదిర, రావిర్యాల, చౌదరిగూడ, పెద్ద ఎల్కిచర్ల, గాలిగూడ, పద్మారం, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి

జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిని కలిసిన యాదవ్‌నగర్ కాలనీవాసులు

షాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

షాబాద్ మండల కేంద్రంలోని యాదవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని యాదవ్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు ఆయనను కలిశారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీ వరకు సీసీ రోడ్డు తదితర సమస్యలను ఆయనకు వినవించారు. జడ్పీటీసీ సానుకూలంగా స్పందించి జడ్పీ చైర్మెన్ అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యల సహకారంతో వెంటనే పనులు ప్రారంభిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, కాలనీవాసులు శ్రీనివాస్, వేణు, రమేష్, నర్సింలు, శివ తదితరులు ఉన్నారు.

ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

-మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్

మాట్లాడుతున్న ప్రభుకుమార్

పెద్దేముల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ హెచ్చరించారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తలో మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన రిలే నిరహార దీక్ష గురువారంతో 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతమైన తట్టెపల్లిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని అన్నారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఎందుకు ప్రకటించడంలేదని ప్రశ్నించారు. 21 రోజులుగా రిలే నిరహార దీక్ష చేపడుతున్న ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. తట్టెపల్లి ప్రాంతం చాల వెనుకబడిన ప్రాంతమని, తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, బిఆర్ఎస్ నాయకులు మహబూబ్, దేవప్ప, రాము, నజీర్, మండల సాధన సమితి సభ్యులు బాబుమియా,ఖాసీంసాబ్, నర్సిములు, ముక్తార్, సాబెర్, పండరి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కొత్తపల్లి గ్రామ సర్పంచ్, నాయకులు

యాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం గురువారం గ్రామ సర్పంచ్ హబీబుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ చిక్కుడు గుండాలు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. నియోజవర్గంలో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేరొ్కన్నారు. యాచారం మండల కేంద్రంలో మైనార్టీలకు రెండు ఎకరాల స్మశాన వాటిక కోసం భూమిని కేటాయించినట్లు తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

-ఎంపిపి కొప్ప సుకన్య భాషా

యాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వేసవి కాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు విధిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి కొప్ప సుకన్య భాషా పేర్కొన్నారు. గురువారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మద్యాహ్న సమయంలో విద్యార్థులు ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించవద్